విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా నెరవేర్చడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం తోటపల్లి గూడూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని, ఈ కార్యక్రమంలో ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి మండలాల వారీగా అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు సత్ఫలితాలనుచ్చాయని, ఇదే తరహాలో మండల కేంద్రాల్లో పర్యటించి సమస్యలు పరిశీలిస్తున్నట్లు చెప్పారు. చుక్కల భూములు, అసైన్మెంట్ భూముల సమస్యను పరిష్కరించామని, దశాబ్దాలుగా అనుభవంలో ఉన్న భూమికి అనుభవదారులకు త్వరలోనే పట్టాలిచ్చేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈసారి వచ్చిన సమస్యలపై అర్జీలు మళ్లీ తాను వచ్చేటప్పటికి పరిష్కారం కావాలని, క్షేత్రస్థాయిలో సమస్య మూలాలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించి, ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాత మళ్లీ ప్రజల వద్దకు వెళ్తామని మంత్రి చెప్పారు. ప్రతి ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్లుమంత్రిఈ సందర్భంగా చెప్పారుతొలుత ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి,అధికారుల సమక్షంలోఆసమస్యలను చర్చించి పరిష్కార మార్గం చూపే ప్రయత్నం చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జడ్పిటిసి శేషమ్మ, ఎంపీడీవో హేమలత, తాసిల్దార్ హమీద్,మండలస్థాయి అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులుపాల్గొన్నారు.

కండలేరురిజర్వాయర్ సందర్శించిన తెలుగుగంగ అధికార బృందం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని కండలేరురిజర్వా యర్ ను, 0/0 కి.మీ.కి నుండి 67.000 నీటినియంత్రణప్రయే జనాలకోసం ఎస్ఎస్‌జి కెనాల్ కాలువ తనిఖీ కె. హరినారాయ ణ రెడ్డి ఎస్ ఇ, పి.విజయకు మార్ రెడ్డి. ఈఈ డివి 2, పి. సత్య ప్రసాద్ ఇఇ డి.వి 1,డి.రాధాకృష్ణ మూర్తి ఇ.ఇ వెంక టగిరి,జి కె. సుబ్రహ్మణ్యేశ్వర రావు డివై ఇ.ఇ,శ్రీనివాస్ కుమా ర్.డి వై ఇ ఇ,నాగేశ్వరావు.డి వై ఇ ఇ,బాబయ్య డి వై ఇ ఇ, కె. తిరుమ లయ్య. ఏ ఇ,గోపీ కృష్ణ ఏ ఇ ఇ మరియు ఇతరులు సందర్శిస్తు న్నారు.

ప్రజాధారణ చూడలేకనే జనసేనపై వైసీపీ విమర్శలు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ :తమ నేత, ప్రముఖ సినీ హీరో పవన్ కళ్యాణ్ ఇటీవల తలపెట్టిన వారాహి యాత్రలో ప్రజాధారణ మెండుగా ఉండడంతో, వైసీపీ నాయకులు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకల కిషోర్ ఎద్దేవా చేశారు. స్థానిక జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వారాహి యాత్రను చూసి పలువురు వైసీపీ నాయకులకు మతి భ్రమించిందని విమర్శించారు. నిర్వహిస్తున్న యాత్రలో పవన్ కళ్యాణ్ మాట్లాడే విధానాలను, పలువురు వైసిపి నాయకులు వక్రీకరించి విమర్శించడం సరికాదని హితవు పలికారు. తమ నేత పవన్ కళ్యాణ్ కు విశేష ఆదరణ తట్టుకోలేక ఏడుపులు ఏడుస్తున్న పలువురు వైసిపి నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు సుధీర్,శ్రీనివాస రెడ్డి, సాయి, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మణి బుక్ స్టాల్ వ్యవస్థాపకులు టిపి. మణికి నివాళి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:నెల్లూరు మణి బుక్ స్టాల్ వ్యవస్థాపకులు, ప్రముఖ హేతువాద కార్యకర్త, సండే మార్కెట్ సీనియర్ సభ్యుడైన టిపి మణి ఉదయం 5:30 గంటలకు అనంతపురం జిల్లా కణేకల్ లో ఆయన కుమారుడు డాఎం దుర్గేష్ ఇంట్లో మరణించారు.2000 సం వరకు నెల్లూరులో జరిగిన అన్ని ప్రగతిశీల, హేతువాద,అభ్యుదయ ఉద్యమాలన్నింటిలో ఆయన చురుకైన పాత్ర నిర్వహించారు.హేతువాదిగా నేత్రదాన, దేహదాన ఉద్యమాల అవసరాన్ని ఆయన ప్రచారం చేశారు.తన దేహాన్ని పరిశోధనల నిమిత్తం వైద్య కళాశాలకు ఇవ్వాలని1993లో ఆయన మరణ శాసనం రాశారు. దానికి అనుగుణంగా ఆయన దేహాన్ని ఈరోజు బళ్లారిలోని విజయనగర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కి అప్పగించడం జరిగింది.సంతాప సూచకంగా నెల్లూరు సండే మార్కెట్ లోని100 షాపులను మూసివేశారు.మణి బుక్ స్టాల్ వద్ద సంస్మరణ సభ నిర్వహించారు.పి.కొండమ్మ సభను పరిచయం చేయగా, సండే మార్కెట్ గౌరవ అధ్యక్షులు జె. కిషోర్ బాబు సభకు అధ్యక్షత వహించారు. కేరళలో పుట్టిన మణి బ్రతుకుతెరువు కోసం పలు వృత్తులు చేశారనీ, ఖాదీ బోర్డులో అవినీతికి నిరసనగా ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి సొంత వ్యాపారం చేసుకున్నారన్నారు. పరమ భక్తుడైన ఆయన దేవుణ్ణి ప్రశ్నిస్తూ జరిగిన సభలు విని హేతువాదిగా మారి, క్రియాశీల హేతువాదిగా ప్రచారం చేశారని- ఆ క్రమంలోనే అభ్యుదయ పుస్తక విక్రతగా మారారని 1984లోసండే మార్కెట్ ఏర్పడ్డప్పటినుండి 1998 వరకు15 సంవత్సరాల పాటు మణి బుక్ స్టాల్ ను నిర్వహించారనీ, నెల్లూరులోని కమ్యూనిస్టులకు, అభ్యుదయ వాదులకు, దళిత సంఘాలకు ఆయన ఆప్తమిత్రుడని చెప్పారు. తెలుగు నేర్చుకుని తెలుగు పుస్తకాలలో ఉన్న సారాన్ని చెబుతూ పుస్తకాలు అమ్మేవారని అన్నారు.ఈ సభలో తిక్కవరపు సుకుమార్ రెడ్డి, ప్రజాసైన్స్ వేదిక నాయకులు జి.మాల్యాద్రి, సాహితీవేత్త డాక్టర్ కాళిదాసు పురుషోత్తం, ప్రజా వైద్యులు దత్తాత్రేయులు, హేతువాది రచయిత రాచపాళెం రఘు , సండే మార్కెట్ అధ్యక్షులు హఫీజుద్దీన్, జనసాహితి సభ్యులు జి. కృష్ణ ప్రసాద్, రక్తదాన ప్రోత్సాహకులు మధు, పి.ఎల్.ఎన్ ప్రకాశం సండే మార్కెట్ కార్యదర్శి సెంథిల్ కుమార్, ముత్తుమారి, శరవణన్,రమేష్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళి అర్పించారు.

మంద కృష్ణ మాదిగ సభను జయప్రదం చేయండి

- ఎం ఎస్ పి జిల్లా కన్వీనర్ పందింటి అంబేద్కర్

విశాలాంధ్ర - కావలి: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో పర్యటిస్తూ ఈనెల 19వ తేదీన వెంకటగిరి, సైదాపురం మండలంలో సభను ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని జయప్రదం చేయాలని ఎం ఎస్ పి జిల్లా కన్వీనర్ పందింటి అంబేద్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ విషయంలో నిర్లక్ష్యం చూపుతున్నారని, గతంలో వైసిపి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వర్గీకరణ చేస్తాము అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వర్గీకరణ విషయాన్ని ప్రస్తావించకపోవడం అన్యాయమని ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చేయకపోతే పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఇప్పటికైనా ఆలోచించి ఈ వర్గీకరణలో న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి జిల్లా మహిళా ఇన్చార్జ్ జానకి, ఎంఎస్పి నియోజకవర్గ కన్వీనర్ అక్కిలి గుంట యేసు, సీనియర్ నాయకులు చేవూరి వరప్రసాద్, ఎంఆర్పిఎస్ పట్టణ నాయకులు చేవూరు కిరణ్, రాము, హజరత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కలెక్టర్ కలిసిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నెల్లూరు జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే అనుబంధ సంఘమైన ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్.. నెల్లూరు జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణ ను కలసి.. వినతిపత్రం అందజేసి.. జర్నలిస్టుల సమస్యలను సవివరంగా కలెక్టర్ కు వివరించగా..సానుకూలంగా స్పందించిన కలెక్టర్.హరినారాయణ..త్వరితగతిన జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఏపీయూడబ్ల్యూజే అనుబంధ సంఘ సంఘమైన ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

రుణమాఫీ పేరుతో రైతుల్ని ముంచేసిన టీడీపీకి :మంత్రి కాకాణి

చంద్రబాబు అధికారంలోకి ఉంటే కరువు కాటకాలే -ఉద్యానవన పంటల్లో ఏపీ అగ్రస్థానంలో ఉంది
రైతు రథం పేరుతో టీడీపీ నేతలు కమీషన్లు కొల్లగొట్టింది నిజం కాదా..?

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: టీడీపీ నేతలు, కార్యకర్తలు కూడా లోకేష్ పాదయాత్రలో పాల్గొనేందుకు ఆసక్తి చూపడం లేదని, యువగళానికి స్పందనే లేదని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం నెల్లూరులో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఏ పంట ఎక్కడ పండుతుందో కనీస పరిజ్ఞానం లేని లోకేష్ కూడా వ్యవసాయం గురించి మాట్లాడు తుంటే నవ్వొస్తుందన్నారు. టీడీపీ హయాంలో సాగు, తాగునీరు లేదని, చంద్రబాబు అధికారంలోకి ఉంటే కరువు కటకాలు విలయతాండవం చేస్తాయన్నారు. బాబు హయాంలో ప్రతి ఏటా కరువు మండలాలు ప్రకటించారని గుర్తుచేశారు. సోమశిల లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొస్తామని చెబుతున్న లోకేష్,చంద్రబాబు హయాంలో ఎందుకు చేయలేకపోయారో సమాధానం చెప్పాలన్నారు. రైతు రథం పేరుతో కమీషన్లు కొల్లగొట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు. అప్పటి మంత్రి సోమిరెడ్డి మిల్లర్ల నుంచి ముడుపులు దండుకున్నాడని గుర్తు చేశారు. చంద్రబాబు హయాంలో విత్తనాల కోసం క్యూలో నిలబడి రైతులు చనిపోయారన్నారు. వ్యవసాయం గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు, టీడీపీ నేతలకు లేదన్నారు. టీడీపీ హయాంలో ఆర్బీకేలను ఎందుకు తీసుకురాలేదని మంత్రి కాకాణి ప్రశ్నించారు. ఉద్యానవన పంటల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందన్నారు. దీన్ని మర్చిపోయి లోకేష్ మాట్లాడుతున్నాడన్నారు. టీడీపీ హయాంలో నకిలీ విత్తనాలు, ఎరువులు పంపిణీ చేశారని,రైతులకు రుణమాఫీ చేస్తామని మోసం చేసింది లోకేష్‌కు గుర్తుకు లేదా అని కాకాణి మండిపడ్డారు.

అభివృద్ధి, సంక్షేమం అందిస్తున్న జగనన్న పాలన::ఎమ్మెల్యే మేకపాటి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: అనంతసాగరం మండలం ఆమనిచిరువెళ్ల, మేకవారిపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించిన ఎమ్మెల్యేరాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు, సంక్షేమ పథకాలు అందిస్తూ జగనన్న పాలన సాగుతోందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. అనంతసాగరం మండలం ఆమనిచిరువెళ్ల సచివాలయం పరిధిలోని మేకపారిపల్లి, ఆమనిచిరువెళ్ల గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన ముమ్మరంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గ్రామాల్లోని కాలనీల్లో పర్యటించి నాలుగేళ్ల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆ కుటుంబానికి అందచేసిన సంక్షేమ పథకాలు మొత్తాన్ని వారికి వివరించారు. సంక్షేమ పథకాల పట్ల సంతృప్తిగా ఉన్నారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఏం చెప్పామంటారు అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామస్తులు తెలిపిన పలు సమస్యలను ఆయన అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆమనిచిరువెళ్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరుకు కృషి చేస్తామని అన్నారు. అదే విధంగా గృహ నిర్మాణాలు, తాగునీటి సమస్యలను వివరించడంతో ప్రతి సమస్యను నమోదు చేసుకుని నిర్ణీత గడువులోపు పరిష్కరించేలా అధికారులకు సూచనలు చేశామని, ఇప్పటికే రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు.ఎస్టీ కాలనీవాసులు తమకు అంగన్ వాడీ కేంద్రం లేదని, సమీపంలో ఉన్న మేకవారిపల్లికి వెళ్లాల్సి వస్తుందని, అంగన్ వాడీ కేంద్రాన్ని మంజూరు చేయించాలని కోరడంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మంజూరుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం మేకవారిపల్లి గ్రామస్తులు తమకు రోడ్డు మంజూరు చేయాలని విన్నవించడంతో అభివృద్ధి నిధులతో రోడ్డు మంజూరుకు చేయిస్తామని వారికి హామి ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలన ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని, ప్రతిపక్షాలు నాలుగేళ్ల పాటు మన పథకాలను పనికి రావని, రాష్ట్రం దివాళా తీస్తుందని అని చెబుతూ ఇప్పుడు ఆ మెనిఫెస్టోలోని పథకాలే ప్రకటించారని, ఇది మన జగనన్న సంక్షేమ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు.ప్రజలంతా రానున్న ఎన్నికల్లో మెనిఫెస్టోలో ప్రతి హామిని నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

మట్టి తవ్వుకున్న వారికి తవ్వుకున్నంత

అడిగే నాధుడు లేడు-చలనం లేని రెవెన్యూ యంత్రాంగం

విశాలాంధ్ర-వరికుంటపాడు: మండలంలోని విరువూరు రెవెన్యూ పరిధిలో అడ్డగోలుగా అనుమతులు లేకుండా రాత్రి వేళలో ఇష్టారాజ్యంగా మట్టి తోలకాలు జరుగుతున్నవి. ట్రాక్టర్లు జెసిబి లు సాయంతో గుట్టు చప్పుడు కాకుండా ఈ వ్యవహారం జరుగుతున్నది. పామూరుకు కూత వేటు దూరంలో రియల్ ఎస్టేట్ వెంచర్లకు ఈ మట్టిని వినియోగిస్తున్నారు. ఇంత జరుగుతున్న మండల రెవెన్యూ యంత్రాంగం ఏమాత్రం తొంగి చూసిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి అనుమతులు లేని అక్రమ దారులపై చర్యలు తీసుకోవాలని విరువురు గ్రామస్తులు కోరుతున్నారు

జగన్ పాలనలో అభివృద్ధి శూన్యం

ఏపీలో మెజార్టీతో గెలుస్తాం

కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎంపీ చింతా మోహన్

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనతో నవ్యాంధ్రప్రదేశ్, అభివృద్ధిలో శూన్యంగా మారిందని కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీ చింతా మోహన్ విమర్శించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, బిజెపి ప్రభుత్వమే చెప్తుండడం గమనార్హమని విమర్శించారు. ఏపీలో, ప్రధాన ప్రతిపక్ష పార్టీ టిడిపి, వైసీపీలు ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. వైసిపి, టిడిపిలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ప్రత్యామ్నాయం తమ కాంగ్రెస్ పార్టీనేనని ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో తమ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఘన విజయం సాధిస్తుందని అన్నారు. ముఖ్యంగా 175 అసెంబ్లీ స్థానాలకు గాను 120, 27 లోక్ సభ స్థానాలకు గాను 17 స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని జోస్యం చెప్పారు. సుమారు నాలుగు సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. దేశం, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తాండవం చేస్తుందని, సామాన్యులకు అందని రీతిలో ధరలు ఆకాశాన్ని అంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు పెరిగి పోయాయని, దాంతో సామాన్య ప్రజల జీవనం కష్టతరంగా మారిందన్నారు. నియంత్రించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

స్వమిత్వ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్

విశాలాంధ్ర- నెల్లూరు బ్యూరో: గ్రామీణ ప్రజలకు ఆస్తిపై హక్కు కల్పించి ఆస్తి కార్డులను పంపిణీ చేసే 'స్వమిత్వ' (సర్వే ఆఫ్ విలేజెస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రొవైజ్డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్) కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో స్వమిత్వ కార్యక్రమం అమలుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో స్వమిత్వ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. డ్రోన్ ఫ్లయింగ్, గ్రౌండ్ ట్రూతింగ్, మ్యాపింగ్, ఓ ఆర్ ఐ తయారు చేయడం, ఆస్తి కార్డులు పంపిణీ చేయడం వంటి ప్రక్రియలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలన్నారు. తొలుత డిపిఓ సుస్మిత మాట్లాడుతూ జిల్లాలో 722 గ్రామపంచాయతీలకు గాను 722 గ్రామపంచాయతీల్లో డ్రోన్ ఫ్లైయింగ్ పూర్తయిందని, 127 గ్రామ పంచాయతీలకు ఓఆర్ ఐ మ్యాప్ లు సిద్ధం చేశామని, 94 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తయిందని,30 గ్రామాల్లో పురోగతిలో ఉందన్నారు. మిగిలిన గ్రామాల్లో కూడా స్వమిత్వ కార్యక్రమాన్ని చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆమె కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో సర్వే, ల్యాండ్ రికార్డుల ఏడి హనుమాన్ ప్రసాద్, సర్వేయర్లు పాల్గొన్నారు.

కోవూరు పెద్దమనిషి ప్రసన్న -బందరు పెద్ద పిచ్చోడు పేర్ని నాని

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: కోవూరు కలుజు పై బ్రిడ్జి నిర్మాణం చేపడతానని తెలిపిన ప్రసన్న దానిని పట్టించుకోవడం మర్చిపోయాడు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకల కిషోర్ ఉపాధ్యక్షుడు సుధీర్ మీడియా సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూపవన్ కళ్యాణ్ మీటింగ్ స్టార్ట్ అవ్వగానే మాకంటే ఎక్కువ ఇంట్రెస్ట్ గా మీరు వింటారని వెంటనే ప్రెస్ మీట్ లు పెట్టి పాయింట్ టు పాయింట్ విమర్శిస్తారు.అనుచరులు వందల కోట్లు మునిగిపోతుంటే గమనించు కొని ఎర్రిబాగుల ప్రసన్నకి వారాహి చూసి మతి భ్రమించినట్లు ఉంది. కనీసం సర్వే లేదు హద్దులు లేవు రెండు ఎకరాలు దాదాపుగా 200 మందికి పంచి ఇచ్చారు అంటే ఒక్కొక్క మనిషికి రోడ్లు అవి పోను 5 అంకణాలు లోపు ఉండే పరిస్థితి.అనేక ఎకరాలకు పొలాలకు నీరుందించే కోవూరు మల్దేవు గుర్రపు డెక్కల తో నిండిపోయి నీటి పారుదల లేక ఇబ్బందిగా ఉంటే,పూడిక పనులు కూడా చేయించలేరు.వీటి గురించి ఏమన్నా ప్రశ్నిస్తే అనుచరులు వచ్చి ఎకరానికి ఎకరానికి ఎన్ని సెంట్లు, సెంటుకి ఎన్ని అంకణాలు నేను ప్రశ్నిస్తారు కానీ అవసరమైన పనులు మాత్రం చేయరు.ఇకపోతే మా పాలేరు .నాని పేపర్ ఒకటి తీసుకొని పవన్ కళ్యాణ్ మీటింగ్ స్టార్ట్ చేయంగానే ఎక్కడెక్కడ వక్రీకరించగలం అని వెతుక్కునే తిక్కలోడు.ప్రజలు రేషన్ కార్డుల కోసం పడే ఇబ్బందులు చూడలేక మ్యారేజ్ అయిన ప్రతి ఒక్కరికి రిజిస్టర్ ఆఫీస్ లో రేషన్ కార్డు ఇప్పిస్తానని పవన్ కళ్యాణ్ చెప్తే.మా పిచ్చోడికి కొన్ని రకాల ప్రభుత్వ హక్కులకు కొన్ని అవసరాలకు మ్యారేజ్ రిజిస్టర్ సర్టిఫికెట్ తీసుకుంటారని..అది రిజిస్టర్ ఆఫీస్ లో ఇస్తారని తెలిసినట్లు లేదు. కనీసం బిడ్డల చదువుకు ఇస్తానన్న రుణాలు కూడా వారికి అందట్లేదు ఈసారి కూడా కాపులు బలి పశువులు కావాలి అని మీరు ఆలోచిస్తున్నట్లు జరగదు.వారికి ఏం కావాలో వారికి తెలుసు చక్కటి ఆలోచనతో కాపులందరూ కూడా ముందుకెళ్ళి పవన్ కళ్యాణ్ గారికి మద్దతు ఇస్తున్నారు. అదే సమస్యలు మీ జగనన్నకి చెబుతాం కార్యక్రమం కు వస్తున్నాయా వస్తే ప్రభుత్వంలో ఉన్న మీరేం సమాధానం చెబుతున్నారు కూడా తెలియజేయాలి అని తెలిపారు. జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ కి వస్తున్న విశేష ఆదరణ తట్టుకోలేక ఏడుపులు ఏడుస్తున్న పిచ్చి వ్యక్తులకు ప్రజలు గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో జిల్లా ఉపాధ్యక్షుడు సుధీర్, శ్రీనివాసరెడ్డి, అల్తాఫ్, పవన్, వర్షన్, సాయి,షారూ,కాసిఫ్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు.

మేయర్‌ను కలిసిన నూతన డిసిపి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నెల్లూరు నగరపాలక సంస్థ నూతన డిప్యూటి సిటీ ప్లానర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన పి.దేవి కుమారీ నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ ను శుక్రవారం మేయర్ ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టినందుకు మేయర్ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి పలు అంశాలపై వారు చర్చించారు. పరస్పర సహకారంతో నగారాభివృద్ధికి కృషి చేయాలని మేయర్ వారికి సూచించారు.

నేదురుమల్లిని కలసిన ఏపూరు సర్పంచ్

విశాలాంధ్ర-రాపూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిటి డెవలెప్మెంట్ బోర్డు చైర్మన్, తిరుపతి జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని రాపూరు మం దలం జె.సి యస్. ఇంచార్జి దం దోలు లక్ష్మీనారాయణ రెడ్డి ఆ ధ్వర్యంలో రాపూరు మండలంలోని ఏపూరు గ్రామ పం చాయ తీ సర్పంచ్ ఇండ్లురి అశ్వని బా లక్రిష్ణరెడ్డి వెంకటగి రిలోని నేదు రుమల్లి రాంకుమా ర్ రెడ్డి నివా సంలో ఆయనను మర్యాద పూ ర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్య క్రమం లో రాపూరు మండలం వైకాపా నాయకులు ఏపూరు (కేతు) సుబ్బారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీపై సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి మండలంలో ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులకు సంబంధించి శుక్రవారం సోషల్ ఆడిట్ జరిగింది. ఏప్రిల్ ఒకటి 2022వ సంవత్సరం నుంచి మార్చి 31 2023 వ సంవత్సరం వరకు జలదంకి మండలంలోని 17 పంచాయతీల పరిధిలో 8,83,91,410 రూపాయల నిధులతో పనులు జరిగాయి. సర్వశిక్ష అభియాన్‌లో జరిగిన పనులలో 55,807 రూపాయలు, ఉపాధి హామీలు 7,353 రూపాయలు, రికవరీ కింద 8,035 రూపాయలు ప్రభుత్వానికి జమ చేయాల్సిందిగా అడిషనల్ పీడీ. నిర్మలాదేవి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఏపీడీ గాయత్రీ దేవి, ఎంపిడిఓ శ్రీధర్ బాబు,విజిలెన్స్ అధికారి సురేష్ బాబు, క్వాలిటీ కంట్రోల్ ఈ ఈ వేణుగోపాల్ రావు,ఎస్ ఆర్ పీ మొరాజ్, ఏపీఓ శ్యామలా, టి ఎ వెంకటస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

రక్తదానం

విశాలాంధ్ర - కావలి: ఇంటూరి సాయి సాకేతన్ 3వ వర్ధంతిని పురస్కరించుకొని తల్లిదండ్రులు ఇంటూరి నాగేశ్వరావు, లక్ష్మి కావలి రెడ్ క్రాస్ లో రక్తదాన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఇంటూరి అశోక్ కుమార్, జె లోహిత్, జె నవీన్ కుమార్, షేక్ మస్తాన్, బి రాజేష్, బి సాయి లోకేష్ తదితరులు రక్తదానం చేసారు. 20 సంవత్సరాల వయస్సులో తమనుండి భౌతికంగా దూరమైన తమ కుమారుడు సాయి సాకేతన్ రక్తదానం పై ఆసక్తి కలిగి ఉండేవాడని, పలుసార్లు రెడ్ క్రాస్ లో రక్తదానం చేయడమే కాక తన మిత్రులతో కూడా రక్తదానం చేయించేవాడని అన్నారు. అందువలన అతని వర్ధంతి సందర్భంగా గత మూడేళ్ళుగా రక్తదానం చేస్తున్నామని, ఈ మహత్తర కార్యక్రమాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు.

నేడు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం

విశాలాంధ్ర - కావలి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహాయంతో గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కావలి ఏరియా హాస్పిటల్ లో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని డిప్యూటి డిఎంహెచ్ వో బ్రిజిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావలి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని ఆమె కోరారు.

8 లక్షలు విలువ చేసే ఎర్రచందనం పట్టివేత

విశాలాంధ్ర -కలువాయి : కలువాయి మండలంలోని కోటూరిపల్లి గ్రామ చెరువు సమీపంలో అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న పది ఎర్రచందనం దుంగలను హెూండా అమేజ్ కారును స్వాధీనం చేసుకున్నట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు వీటిని భద్రత నిమిత్తం ఆదురుపల్లి గూడౌన్లకు తరలించినట్లు వారు తెలిపారు ఈ దాడుల్లో కలువాయి మరియు గోనుపల్లి సిబ్బంది ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు

ట్రై కలర్ ను విడుదల చేసేందుకు సిద్ధంగా బెస్ట్ అగ్రోలైఫ్ లిమిటెడ్

విశాలాంధ్ర-నెల్లూరు: భారతీయ వ్యవసాయ రసాయన పరిశ్రమలో ప్రధాన సంస్థలలో ఒకటైన బెస్ట్ అగ్రోలైఫ్ లిమిటెడ్, సెక్షన్ 9 (3) ఎఫ్ఐఎం కింద ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 10 శాతం, డైఫెనోకోనజోల్ 12.5 శాతం, సల్ఫర్ 3 శాతం, స్కాండియం ఉత్పత్తి యొక్క స్వదేశీ తయారీకి రిజిస్ట్రేషన్ పొందినట్లు శుక్రవారం ప్రకటించింది. దీనితో బెస్ట్ అగ్రోలైఫ్ లిమిటెడ్ భారతదేశంలో ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ 10 శాతం, డైఫెనోకోనజోల్ 12.5 శాతం, సల్ఫర్ 3 శాతం స్కాండియంను తయారు చేసిన మొదటి భారతీయ వ్యవసాయ రసాయన కంపెనీగా అవతరిస్తుంది. ఈ ఉత్పత్తిని జులైలో ట్రైకలర్ బ్రాండ్ పేరుతో విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని, ఇది తమ పేటెంట్ ఉత్పత్తి అవుతుందని అగ్రోలైఫ్ లిమిటెడ్ ఎండి విమల్ కుమార్ అన్నారు.

యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే మేకపాటి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తూ స్కిల్ డెవలప్ మెంట్, శిక్షణా సంస్థ ద్వారా ఆత్మకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 24వ తేది నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో స్కిల్ డెవలప్ మెంట్ అధికారులతో కలసి జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో 18 నుండి 30 సంవత్సరాలలోపు నిరుద్యోగ యువతి యువకుల కోసం 15 కంపెనీల ద్వారా 1300 పైచిలుకు ఉద్యోగ అవకాశాలు ఈ జాబ్ మేళా ద్వారా కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 24వ తేది ఉదయం 9 గంటల నుండి నిర్వహించే ఈ జాబ్ మేళాకు ప్రఖ్యాత కంపెనీలు పాల్గొంటున్నాయని, 10వ తరగతి నుండి ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లమో, డిగ్రీ, బిటెక్ చదివిన నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎమ్మెల్యే వెంట జిల్లా స్కిల్ డెవలప్ మెంట్ అధికారి వీనిల్ కుమార్, డీఆర్ డీఏ జిల్లా జాబ్ మేనేజర్ హైమావతి, ప్లేస్ మెంట్ ఎగ్జిక్యూటివ్ జనార్ధన్ తదితరులు ఉన్నారు.

తెలుగుదేశం పార్టీలో పెరుగుతున్న చేరికలు

విశాలాంధ్ర -ఉలవపాడు : నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయి. తెలుగుదేశం పార్టీ పై నమ్మకం, నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు ఇస్తున్న భరోసాతో, పలువురు నేతలు టీడీపీలో చేరేందుకు ముందుకు వస్తున్నారు. తాజాగా ఉలవపాడు మండలం, కరేడు పంచాయతీ పరిధిలోని చైతన్యనగర్ లో 19 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. నాగేశ్వరరావు గారు వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.నాయుడు రాము, సైకం రవికుమార్, అప్పాడి గణేష్, పిన్ని మహేష్, కొక్కిలిగడ్డ శ్రీహరి, గొల్లపోతు సాయి, గొల్లపోతు శ్రీను, గొల్లపోతు సారథి, సింగోతు శివాజీ, సింగోతు రాము,గొల్లపోతు బాలాజీ, నాయుడు సాగర్, నాయుడు వెంకట్,సింగోతు జయరాం, సింగోతు హరిప్రసాద్, అప్పాడి శ్రీను,సైకం కిరణ్ కుమార్,గొల్లపోతు పవన్ కుమార్, కొక్కిలిగడ్డ తేజ కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కొత్తగా పార్టీలో చేరిన వారికి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, పార్టీలోని నేతలతో కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరులో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వారంతా నాగేశ్వరరావు గారికి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నా ప్రసాద్, సీనియర్ నాయకులు పోలుబోయిన శ్రీను, బంగారురెడ్డి, పిగిలి శ్రీను, మెట్టా శ్రీనివాసరెడ్డి, సంకే బాలచంద్రరావు, బాలమురళి, వల్లభుని రమణయ్య, కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో బీద మస్తాన్ రావు

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:న్యూఢిల్లీలో పార్లమెంట్ భవనంలో వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య శాఖ, మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖల పార్లమెంటరీ కమిటీ సమావేశము జరిగినది.ఈ సమావేశంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులైన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు కమిటీలో సభ్యులైన పార్లమెంటు సభ్యులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ మంత్రిత్వ శాఖలో గల వివిధ డిపార్ట్మెంట్లు అయిన వ్యవసాయం రైతుల సంక్షేమం, వ్యవసాయ పరిశోధనా విభాగం, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, మత్స్యశాఖ మొదలగు డిపార్ట్మెంట్ల అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశములో స్టాండింగ్ కమిటీ కి సమర్పించిన కోస్టల్ ఆక్వాకల్చర్ అథారిటీ (సవరణ)బిల్లు2023 ముసాయిదాపైచర్చించారు.

క్షయ వ్యాధిగ్రస్తులు నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ ::కందుకూరు పట్టణ పరిధిలో గల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తూర్పు వడ్డీ పాలెం సంతోష్ నగర్ నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లా క్షయ నియంత్రణ అధికారి ఆదేశాల మేరకు కందుకూరు ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం ప్రియంవద ఆధ్వర్యంలో ప్రధానమంత్రి టీ బి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు (రెండు) ఆరోగ్య కేంద్రాల్లో 20 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకుల సంచులను పంపిణీ చేయడమైనది.ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా మందులు వాడుతూ ఈ సమయంలో మంచి పౌష్టికాహారం కూడా తీసుకోవాలని దీని ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో తూర్పు వడ్డిపాలెం వైద్యాధికిరిని డాక్టర్ పి. బ్యూలా గ్రేస్ సంతోష్ నగర్ పట్టణ వైద్యాధికారిని డాక్టర్ పి.స్టెల్లా కారుణ్య ఆరోగ్య విస్తరణ అధికారి షేక్ ఆరిఫుల్లా టీ బి హెల్త్ విజిటర్ మంజుల హెల్త్ సూపర్వైజర్ కే.పద్మావతి,ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు ఆదుకోవాలని వినతి

విశాలాంధ్ర - ఉలవపాడు : కరేడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్టీ బాలికల గురుకుల పాఠశాల ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న జిల్లా పరిషత్ కు సంభందించిన స్థలంలో పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ లతో కుమ్మక్కై అధికార పార్టీ నాయకులు అక్రమ అక్రమ కట్టడాన్ని నిర్మిస్తున్నట్లు ఆ కట్టడాన్ని వెంటనే నిలుపుదల చేయాలని కరేడు గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లా పరిషత్ కు సంభందించిన స్థలాన్ని విడిచి పెట్టకుండా అధికార పార్టీ నాయకులు అక్రమంగా దౌర్జన్యంగా నిర్మాణం చేపడుతున్నట్లు వారు తెలిపారు.ఒక వైపు ఎస్టీ బాలికల గురుకుల పాఠశాల మరొక వైపు నివాస గృహాలు,మిల్క్ ఫీడింగ్ పాయింట్, ప్రభుత్వ కార్యాలయాల కు వెళ్ళే దారిలో అక్రమ కట్టడం నిర్మించడం దారుణమని అన్ని తెలిసి కూడా ఈ అధికారులు అక్రమ కట్టడాల కు ఎలా అనుమతి ఇస్తున్నారో తెలియట్లేదు అని మండి పడ్డారు. దీనిపై పంచాయితీ అధికారులు వెంటనే దర్యాప్తు చేపట్టి ఈ అక్రమ కట్టడాన్ని అడ్డుకోవాలని వారు కోరారు.ఈ కట్టడాన్ని అధికారుల నిలుపుదల చేయకుంటే పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలుగు దేశం పార్టీ నాయకులు హెచ్చరించారు. గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కన్నా ప్రసాద రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మెట్టా శ్రీనివాస రెడ్డి, నియోజక వర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కత్తి ప్రసాద్,కస్టర్ ఇంఛార్జి పోలుబోయిన శ్రీనివాసులు,యూనిట్ ఇంఛార్జి కోటంగారి బాలమురళి, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి రేగలగడ్డ శ్రీనివాసులు,మాజీ సొసైటీ ప్రెసిడెంట్ పామంజి పోలిశెట్టి, బూత్ కన్వీనర్లు పున్నేపల్లి శ్రీనివాసులు, కత్తి వెంకటేశ్వర్లు, మండల తెలుగు యువత నాయకులు గద్దం నవీన్, సీనియర్ నాయకులు చిట్టా బంగారెడ్డి,సంకే పాల చంద్ర రావు, కరేటి గోపాల్, పెల్లేటి హరిబాబు,బూత్ లెవెల్ ఏజెంట్స్ కత్తి నారాయణ, నాళం సుధాకర్,తదితరులు ఉన్నారు.

దొంగతనం కేసులలో ముగ్గురు అరెస్ట్

ముత్తుకూరు-విశాలాంధ్ర: గంజాయి అమ్ముతూ, రాత్రి వేళల్లో దేవాలయాల్లోను, ఇళ్లలో దొంగతనానికి పాల్పడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు శుక్రవారం నెల్లూరు రూరల్ డిఎస్పి వీరాంజనేయ రెడ్డి తెలిపారు. స్థానిక సర్కిల్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టు పరిసర ప్రాంతాల్లో పనిచేసే కార్మికులకు ముత్తుకూరుకు చెందిన అరవ వినోద్, సైదాపురం మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన బుజ్జా శైలేష్, నెల్లూరు సిటీ వెంగళరావు నగర్కు చెందిన గుంద్రాతి సిద్దు అనే యువకులు వ్యసనాలకు బానిసై గంజాయి తెచ్చి చుట్టుపక్క ప్రాంతాలలో అమ్ముతూ, రాత్రి వేళల్లో ఇందుకూరుపేట రామాలయంలో దొంగతనం ముత్తుకూరు మండలం దుత్తపాడు లో ఉన్న రామాలయంలో అమ్మ వారి మెడలో ఉన్న తాళిబొట్టు, ముత్తుకూరు పొట్టిపాడు గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనం చేశారన్నారు. మనుబోలు మండలం బండేపల్లిలో గంగమ్మ గుడి, పొదలకూరు మండలం ముదిగేడు గ్రామంలో మాతమ్మ గుడి కొడవలూరు మండలం పద్మనాభ సత్రం సాయిబాబా గుడిలో కూడా దొంగతనానికి పాల్పడ్డారన్నారు. నెల్లూరు కాపాడి పాలెం కు చెందిన జహీరాభి వద్ద ఆరు కిలోల గంజాయిని వీరందరూ కొనుగోలు చేసి కృష్ణపట్నం పోర్టు లో పనిచేసే కూలీలకు అధిక రేటుకు అమ్మడం జరిగిందన్నారు. దొంగతనం చేసిన సొమ్ముతో మూడు చోట్ల ఏర్పాటు చేసుకున్న స్థావరాలు అయినా పొదలకూరు రోడ్లో పాడుబడిన రైస్ మిల్లును, కొత్తూరు స్మశానం వద్ద ముళ్ళ పొదలలో, దొంతల చెరువు వద్ద గంజాయి తాగేందుకు స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఈనెల 15వ తేదీ బ్రహ్మదేవుని వద్ద ముత్తుకూరు ఎస్సై శివ కృష్ణారెడ్డి తన బృందంతో కలిసి బైక్ పై వెళుతున్న ఈ ముగ్గురిని పట్టుకుని వారి వద్ద నుండి మూడున్నర కేజీల గంజాయి, 7000 రూపాయల నగదు, రెండుసార్లు బంగారం, రెండు ద్విచక్ర వాహనాల స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ముగ్గురిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు అలాగే వీరిని పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన ఎస్ఐ శివకృష్ణారెడ్డిని, సిబ్బంది అయిన పెంచలయ్య, సుధాకర్, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, నాగార్జున, సుమన్, వెంచర్యాలను డిఎస్పి వీరాంజనేయరెడ్డి రివార్డులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలను సందర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:జగనన్న కాలనీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి గృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్, అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్, నెల్లూరు నగరంలోని అక్కచెరువుపాడు, వేంకటేశ్వరపురం వద్ద పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలను సందర్శించి చేపట్టిన గృహ నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ అక్కచెరువు పాడు వద్ద ఏర్పాటుచేసిన జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు.ఈ లే అవుట్లో మొత్తం 1987 ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, వివిద దశల్లో నిర్మాణ పనులు జరుగుచున్నవని గృహ నిర్మాణ సంస్థ పి.డి, జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఇళ్ల నిర్మాణాలు పురోగతిపై హౌసింగ్, మున్సిపల్ అధికారులు ప్రతి రోజు పర్యవేక్షణ చేయడంతో పాటు ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు స్టేజీ అప్డేషన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్వయం సహాయక సంఘంలో ఉన్న ప్రతి గృహ నిర్మాణ లబ్దిదారునికి 35 వేల రూపాయల ద్వాక్రా రుణం మంజూరయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రూఫ్ కాస్ట్(ఆర్ సి) వరకు వచ్చిన ఇళ్లన్నీ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లి వివిధ దశల్లో వున్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను, జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, గృహ నిర్మాణాలు చేపడుతున్న కాంట్రాక్టర్స్ తో మాట్లాడటం జరిగింది. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గృహాల నిర్మాణాల పురోగతి ఆశించినంతగా లేదని పేర్కొంటూ ఇకపై ప్రత్యేక శ్రద్ధతో ప్రతిరోజు సమీక్షించి నిర్దేశిత లక్ష్యం మేరకు పురోగతి సాధించాలని, అలాగే నిర్మాణ వ్యయానికి సంబంధించిన బిల్లులను ప్రతి రోజు ఆన్ లైన్లో నమోదు అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్, హౌసింగ్ శాఖ పిడి ని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలతో పాటు జగనన్న కాలనీల్లో విద్యుత్, సైడు కాలువలు, త్రాగునీరు, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారుఅనంతరం కలెక్టర్ వెంకటేశ్వరపురం వద్ద గల జగనన్న కాలనీలో చేపట్టిన ఇళ్ళ నిర్మాణాల పురోగతిని పరిశీలించి, ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట నెల్లూరు నగర పాలక కమీషనర్ వికాస్ మర్మత్, హౌసింగ్ పి డి నాగరాజు, , హౌసింగ్ శాఖ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల వద్ద తడి, పొడి చెత్త బుట్టలు ఏర్పాటు చేసుకోవాలి:కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణలో తడి, పొడి చెత్తను విడివిడిగా అందించి మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించాలని, ప్రతీ దుకాణం వద్ద డస్ట్ బిన్ లను నిర్వాహకులు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా బట్వాడీ పాలెం, అలంకార్ సెంటర్, కోటమిట్ట రోడ్డు, చేపల మార్కెట్టు పరిసరాలు, బారకాస్ సెంటర్, మద్రాస్ బస్ స్టాండు తదితర ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ శుక్రవారం ఉదయం 6.30 గంటలకు పర్యవేక్షించారు. స్థానిక మద్రాస్ బస్టాండ్ సమీపంలోని ఒక బార్ అండ్ రెస్టారెంట్ పరిసరాల్లో ప్లాస్టిక్ గ్లాసులు, లిక్కర్ సీసాలు, పేపర్లు, ప్లాస్టిక్ కవర్లు ఉండడాన్ని గమనించిన కమిషనర్ బార్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే పరిసరాలను శుభ్రం చేయాలని బార్ యాజమాన్యానికి హెచ్చరించి, నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు జరిమానా విధించమని అధికారులను ఆదేశించారు. చేపల మార్కెట్టు సమీపంలోని చికెన్ దుకాణాల నిర్వాహకులతో మాట్లాడుతూ వ్యర్ధాలను డ్రైను కాలువల్లో వేయరాదని, ప్రతీ దుకాణం బయట తడి, పొడి చెత్త సేకరణకు విధిగా డస్ట్ బిన్ లను తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. డస్ట్ బిన్ లను ప్రజలకు కనిపించేలా షాపుల ప్రాంగణాల్లో ఉంచి, ఖాతాదారులు తప్పని సరిగా వినియోగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. షాపుల పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే షాపు నిర్వాహకునికి జరిమానా విధిసామని కమిషనర్ హెచ్చరించారు. అనంతరం రామయ్య బడి సమీపంలోని ప్రధాన డ్రైను కాలువను కమిషనర్ పరిశీలించారు. నగర వ్యాప్తంగా ఉన్న అన్ని డ్రైను కాలువల్లో పూడికతీత పనులను క్రమంతప్పకుండా నిర్వహిస్తూ, సిల్టు వ్యర్ధాలను ఎప్పటికప్పుడు తొలగించేలా పర్యవేక్షించాలని అధికారులు, సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, సూపర్వైజర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో సంబంధించిన క్లెయిమ్స్‌ను త్వరితగతిన పరిష్కరం:కలెక్టర్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: జిల్లా వ్యాప్తంగా ఓటర్ల జాబితాలో మార్పులుచేర్పులకు సంబంధించిన క్లెయిమ్స్ ను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ యం హరినారాయణన్ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్ల తో ఓటర్ల చేరికలు, తొలగింపులు, ఎలక్ట్రోల్ నవీకరణ, కొత్తగా యువ ఓటర్ల నమోదు, ఫిర్యాదులు, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్న కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ల జాబితాలో ఓటర్ల నమోదు కోసం వస్తున్న దరఖాస్తులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతోందన్నారు. జిల్లాలో 19,13,321 మంది ఓటర్లుగా గుర్తించడం జరిగిందన్నారు. ఓటర్ల స్త్రీ పురుష నిష్పత్తి 1000 : 1037 గా ఉందని తెలియచేశారు. జనవరి 6 నుంచి ఇప్పటివరకు జిల్లాలో కొత్తగా 17556 మందికి ఓటు హక్కు కల్పించగా, చిరునామా మారడం, మరణించడం తదితర కారణాల తో 6956 మందిని తొలగించడం జరిగిందని తెలియ చేశారు. ఫారం -6 కు సంబందించి 9580 దరఖాస్తులలో 6971 ఆమోదించి, 1305 దరఖాస్తులను తిరస్కరించామని, 1304 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. అదేవిధంగా 17 సంవత్సరాలు వయస్సు దాటిన వారికి సంబంధించి 2454 మంది నుంచి ముందస్తుగా ఫారం 6 ను తీసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఏ ఒక్క ఓటరు కు ముందస్తు నోటీస్ ఇవ్వకుండా సుమోటో గా ఓటర్లను తొలగించరాదని, నోటీస్ ఇచ్చిన తర్వాతనే తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి బూత్ స్థాయి అధికారుల వరకు జూన్ ఒకటి నుంచి జూలై 20 వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు చేపట్టాలని, ఓటర్ల నమోదు, హేతుబద్ధీకరణ, తదితర ప్రక్రియను ఆగస్ట్ 22 నుంచి సెప్టెంబర్ 29 వరకు జరుగుతుందని, ఓటర్ జాబితా డ్రాఫ్ట్ రోల్ పబ్లికేషన్ సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 16 వరకు జరిపి, జాబితా సమగ్ర డ్రాఫ్ట్ రోల్ ప్రకటన, పునర్వ్చరణ, ప్రత్యేక ప్రచార ప్రక్రియ, ఇతర కార్యకలాపాల ప్రక్రియ అక్టోబర్ 17 నుంచి డిసెంబర్ 26 వరకు జరిపి తదుపరి 2024 జనవరి ఒకటిన సప్లిమెంట్ జాబితా ప్రచురణ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.

ఉపాధిపనులను తనిఖీ చేసిన శిక్షణ డిప్యూటీ కలెక్టర్

విశాలాంధ్ర-చిట్రగుంట: బోగోలు మండలం ఉమామహేశ్వర పురంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను జిల్లా శిక్షణ డిప్యూటీ కలెక్టర్ ఏ మహేష్ శుక్రవారం తనిఖీ చేశాడు గ్రామంలో జరుగుతున్న పశువుల త్రాగునీటికి తవ్వుతున్న నీటి నిల్వ గుంటలు వ్యవసాయ కాలువలమరమ్మత్తులు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఎన్ ఎం ఎంఎస్ విధానం పథకం అమలులో కొత్తగా వచ్చిన మార్పులు కూలీలకు గిట్టుబాటు కూలి పలు అంశాలను కూలాంకుశంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధి హామీ కార్యాలయాన్ని తనిఖీ చేసి పలు రికార్డులు తనిఖీ చేయడంతో పాటు కొలతల నమోదు మాస్టర్ల నమోదును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఏపీవో శ్రీనివాసులు ఇంజనీరింగ్ సహాయకుడు రవి సాంకేతిక సహాయకులు క్షేత్ర సహాయకులు తదితరులు ఉన్నారు

రైతులకు న్యాయం చేయండి

- కావలి అగ్రికల్చర్ ఏడిని కలిసిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి: రైతులకు న్యాయం చేయాలని కావలి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు అగ్రికల్చర్ ఏడిఏ కి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సాయంత్రం కావలి అగ్రికల్చర్ ఏడిఏ నాగరాజు ని సుబ్బనాయుడు వారి కార్యాలయానికి వెళ్లి కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏడిఏ ని సత్కరించి కావలి పట్టణ , రూరల్ మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులను సుబ్బానాయుడు పరిచయం చేశారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో రైతులకు అవసరమైనటువంటి పనిముట్లు అడిగిన వారందరికీ అందించామని వెల్లడించారు. రైతులకు పార్టీతో సంబంధం లేదని, ప్రతి ఒక్క రైతుకి పథకాలు అందే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, పట్టణ పార్టీ యువత అధ్యక్షులు కావేటి శివకుమార్, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి దార్ల శివకుమార్, పట్టణ 31వ వార్డు పార్టీ ఇంచార్జ్ మంచాల ప్రసాద్, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పులి రమేష్ యాదవ్, పట్టణ పార్టీ నాయకులు వర్ధినేని వెంకటేశ్వర్లు నాయుడు, అంబటి కిషోర్, కళ్యాణ్, గునుపూడి కృష్ణ, తదితర రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌ని విమర్శించడం తగదు

విశాలాంధ్ర - కావలి: ప్రజా సమస్యల మీద పోరాడుతున్న పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తే మాజీ మంత్రి పేర్ని నాని తాట తీస్తామని జనసేన నాయకులు సిద్దు, తోట శేషయ్య హెచ్చరించారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ అధికారం ఉంది కదా అని ప్రెస్ మీట్ లు పెట్టి, చెప్పులు చూపిస్తే ఆ చెప్పులతోనే ప్రజలు వచ్చే ఎన్నికల్లో మిమ్మల్ని తరిమి తరిమి కొడతారని తెలిపారు. మీకు ఓట్లేసిన రాష్ట్ర ప్రజలకు మంచి భవిష్యత్తు ఇవ్వండని, మీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయండని హితవు పలికారు. మీ ప్రవర్తన ఇలాగే ఉంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ అధ్యక్షులు తిరుపతి, బోగోలు ప్రధాన కార్యదర్శి చంటి, మనోజ్, తోట సాయి, హరీష్, సయ్యద్, చిన్న, మునునూరు సాయి, రాము, హరికృష్ణ, మణి, తిరుపతి, జాషువా, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు తొత్తుగా ప్రభుత్వం

-ఏబీవీపీ నెల్లూరు జిల్లా కన్వీనర్ మల్లవరపు అశోక్ రెడ్డి

విశాలాంధ్ర - కావలి : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించకుండా ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం తొత్తుగా మారిందని ఏబీవీపీ నెల్లూరు జిల్లా కన్వీనర్ మల్లవరపు అశోక్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ పాఠశాల లు ప్రారంభమైనా నాడు-నేడు పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతు న్నారన్నారు. ప్రభుత్వ విద్యను ఖూనీ చేస్తూ, ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలకు ప్రభుత్వం తొత్తుగా మారిందని అన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫామ్ లు విక్రయిస్తూ పాఠశాలలో వ్యాపారం చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ దందాకు పాల్పడుతుంటే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నా దన్నారు. విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్నటువంటి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కావలి నగర కార్యదర్శి త్రినాథ్, సహాయ కార్యదర్శి హరీష్, నవీన్, సతీష్, విద్యార్థి నాయకులు లక్ష్మణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందచేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:: ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రం రెడ్డి అనంతసాగరం మండలం ఆమనిచిరువెళ్ల గ్రామ యువతకు క్రికెట్ కిట్‌ను శుక్రవారం నెల్లూరులోని మేకపాటి కార్యాలయంలో అందచేశారు. గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆమనిచిరువెళ్లలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డి పర్యటిస్తున్న సమయంలో తమకు క్రికెట్ కిట్ అందచేయాలని పలువురు ఆయనను కోరారు.స్పందించిన ఎమ్మెల్యే యువతను క్రీడల పట్ల ప్రోత్సహించేందుకు నూతన క్రికెట్ కిట్ ను శుక్రవారం వారికి అందచేసి క్రీడల్లో బాగా రాణించాలని ప్రోత్సహించారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గతంలోనూ ఇలా క్రీడా సామాగ్రిని అందచేసి యువతను క్రీడలు వైపు ప్రోత్సహించిన విషయం విదితమే.

కోదండ రామాలయానికి మైక్‌సెట్,బీరువా వితరణ

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని పంగిలి గ్రామంలో ఈనెల14 తేద బుధవారం బిసి కాల నీ లో విగ్రహ ప్రతిష్ట జరిగిన శ్రీ శ్రీ శ్రీ కోదండరామాలయానికి దేవళ్ళ అంకయ్య తల్లిదండ్రులు స్వర్గీయ దేవళ్ళ చిన పెంచలయ్య, లక్ష్మీనరసమ్మ గార్ల జ్ఞాప కార్థం శుక్రవారం మైక్ సెట్ మరియు బీరువా ఆలయంలో విరాళంగా అందజేశారు. ఏపీ బిసి చైతన్య సమితి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు దేవళ్ళఅంక య్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు తనిఖీ

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలో లోని ఆర్ల పడియా పుల్లాయి పల్లి గ్రామాలలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను స్థానిక ఏపీవో శ్రీనివాసులు శుక్రవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 30 ఎకరాల పండ్ల చెట్లను పెంచేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ప్రస్తుతం 26 ఎకరాలలో వల్ల చెట్లను పెంచేందుకు సోమవారం నుంచి పనులు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు వేసే దృశ్య ఉపాధి హామీ పనులు చేసే కూలీలు ఉదయం 6 నుంచి 10 గంటలలోపు ప్రభుత్వం నిర్ణయించిన 272 రూపాయల కూలి పడేలా కొలతల ప్రకారం పని చేసుకోవాలని సూచించారు పని ప్రదేశాల్లో టెంట్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు తాగునీరు సదుపాయం తప్పనిసరిగా ఉండాలని సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి వంద రోజుల పని దినాలు

విశాలాంధ్ర-జలదంకి: ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి వందరోజుల పని దినాలు కల్పించాలని ఉదయగిరి ఏపీడి గాయత్రీ దేవి జలదంకి ఏపీవో శ్యామలను ఆదేశించారు. ప్రతి రోజూ 272రూపాయలు కులీ వచ్చేలా పని చూపించాలన్నారు. ప్రతి కుటుంబానికి 27,000 వచ్చేలా పనులు చూపించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారన్నారు. శుక్రవారం జలదంకి పంచాయతీ పరిధిలో ఏటి కాలువ కు చేస్తున్న ఉపాధి హామీ పనులను ఆమె పరిశీలించారు. వసతులు ఉన్నాయా, లేవా... పనులు సరిగా చూపిస్తున్నారా లేదా అంటూ ఉపాధి హామీ కూలీలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్యామల, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటస్వామి, ఫీల్డ్ ఆఫీసర్ యాటగిరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రలో పేట నాయకులు

విశాలాంధ్ర-అనుమసముద్రం పేట: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యు వగలం పాద యాత్ర నిర్వహిస్తున్న యువ నేత నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా అనంతసాగరంలో జరిగిన బహిరంగ సభకు ఏఎస్పేట మండల నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఆ పార్టీ మండల కన్వీనర్ రమేష్ నాయుడు ఆధ్వర్యంలో పలు గ్రామాల నాయకులు బయలుదేరి వెళ్లారు. సభ అనంతరం జరిగిన పాదయాత్రలో ఏఎస్పేట టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ లోకేష్ తో కలిసి పాదయాత్ర చేశారు. సందర్భంగా ఆయనతో కలిసి పాదయాత్ర నిర్వహించి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్ళారు. వెళ్లిన వారిలో ఎస్ దాని, డాక్టర్ ఖాజా మియా, డాక్టర్ సిరాజ్ బాబు ఏ వి కృష్ణా రెడ్డి, తదితరులుతున్నారు.

పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

- జనసేన నియోజకవర్గ ఇంచార్జి అళహరి సుధాకర్

విశాలాంధ్ర - కావలి: జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు సరికాదని, మాజీ మంత్రి పేర్ని నాని ఇలాంటి వ్యాఖ్యలు పవన్ కళ్యాణ్ పై మరోసారి చేస్తే సహించేది లేదని జనసేన నియోజకవర్గ ఇంచార్జి అళహరి సుధాకర్ తెలిపారు. శుక్రవారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్ లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ వారాహి మొదటి సభ జయప్రదం కావడంతో తట్టుకోలేక తాడేపల్లి నుండి ఇచ్చిన వచ్చిన స్క్రిప్ట్ ను నాని చదివారన్నారు. జగన్ మీద కాకుండా, బందర్ ప్రజలపై నీ విశ్వాసం చూపించాలని అన్నారు. జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య, టౌన్ ప్రెసిడెంట్ పోబ్బా సాయి, కావలి అధికార ప్రతినిధి రిషికేష్, బెల్లంకొండ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ కాపుల నాయకుడిని కాపుల చేత తిట్టిపిస్తే ఈ సారి కాపుల ఓట్లు వైసిపి కి వస్తాయి అనుకోవడం జగన్ భ్రమ అని, జగనన్న మెప్పుకోసం రేపు నీ కొడుక్కి ఎమ్మెల్యే టికెట్ ఇస్తాడని ఎంత మొరిగినా ప్రయోజనం ఉండదని అన్నారు. ఈ కారక్రమంలో శరణ్, ఆలా శ్రీనాథ్, మని, రవి కుమార్, మస్తాన్, ప్రవీణ్, తాసిఫ్, రామకృష్ణ, నాగార్జున, మహేంద్ర, షాన్బాషా, మౌలాలి, శ్రీహరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చురకశ్రీ కి మాతృవియోగం

విశాలాంధ్ర - కావలి : స్థానిక శ్రీ పొట్టిశ్రీరాములు మునిసిపల్ పాఠశాల స్కూల్ అసిస్టెంట్, కవి సయ్యద్ హయ్యుల్ హయ్యుమ్ (చురకశ్రీ) తల్లి సయ్యద్. ఉమ్మెహాని (76) గురువారం రాత్రి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న హ్యాపీ సేవా సంస్థ సభ్యులు స్థానిక కసాయి వీధి లోని చురకశ్రీ స్వగృహానికి వెళ్లి ఆమెకు నివాళులు అర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్ధించి, వారి కుటుంబానికి మనోనిబ్బరాన్ని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా, గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా, జాయింట్ సెక్రెటరీ మారుబోయిన నాగరాజు, ఉపాధ్యక్షులు దేవరకొండ విజయ్ పాల్గొన్నారు.